ఈనెల 24న ఉచిత వైద్య శిబిరం

ఎల్బీనగర్, ఫిబ్రవరి 22: మల్లా రెడ్డి సేవా ట్రస్ట్ సహకారంతో సన్ షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిబ్ర వరి 24వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని నిర్వా హకులు శరణ్ ఒక ప్రకటనలో తెలి పారు. మోహన్‌నగర్ కమర్షియల్ టాక్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహి స్తున్నామని అన్నారు.

జాతీయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలి

వనస్థలిపురం, ఫిబ్రవరి 22: జాతీయ సంకల్ప యాత్రను విజ యవంతం చేయాలని బీఎన్‌రెడ్డిన గర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు బీఎన్‌రెడ్డి నగర్‌లో యాత్ర ప్రారంభం అవుతుంద న్నారు. కార్యక్రమానికి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ముఖ్య అతి థిగా హాజరవుతున్నారని తెలిపారు. ప్రజలంతా అధిక సంఖ్యలో హాజరై యాత్రను విజయవంతం చేయా లని విజ్ఞప్తి చేశారు. బూత్ సభ్యులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, డివిజన్ కమిటీ నాయకులు, విభాగాల నాయకులు హాజరు కావాలని కోరారు.

నిధులున్నా.. పనులేవి..?

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న టీచర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు జగన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు

- టీచర్స్ కాలనీ ఫేజ్-1లో సీసీ రోడ్డుకు హెచ్ఎండీఏ నిధులు మంజూరు
- శంకుస్థాపన చేసి ఎనిమిది నెలలు
- అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.. ఆగిన పనులు
- రోడ్డు పనులు చేయాలంటూ.. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా
- అధికారులకు వినతి పత్రం అందజేత

బడంగ్‌పేట, ఫిబ్రవరి 22: నిధులు ఉన్నా.. పనులు చేయ లేని దుస్థితి. డీఈ గోపీనాథ్ నిర్లక్ష్యం కారణంగా నెలల తరబడి రోడ్డు పనులు ఆగిపోయాయి. సీసీ రోడ్డు పనులు ఎందుకు చేయడం లేదని కాలనీవాసులు అడిగితే.. నిర్లక్ష్యంగా సమాధా నమిస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పలుమార్లు ఆదేశించినా అతడు పట్టించుకోవడంలేదు. మేయర్ దుర్గా దీప్‌లాల్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి చెప్పినా.. డోంట్ కేర్ అంటున్నాడు. చివరకు గత కమిషనర్ వాణిరెడ్డి జోక్యం చేసుకొని చెప్పినా.. ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. ఏతా శ్రీనివాస్, కాంట్రాక్ట ర్‌కు చెప్పినా ఫలితం లేదు. రోడ్డు పనులు పూర్తి చేయాలని ఎన్నిసార్లు అడిగినా డీఈ, ఏఈలు నిర్లక్ష్యంగానే సమాదానమి స్తున్నారంటూ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత్యంతరం లేక చివరకు టీచర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జెల్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎదుట గురువారం ధర్నాకు దిగారు. ప్ల కార్డులు చేత బట్టి.. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీసీ రోడ్డు పనులు చేయించాలని డిమాండ్ చేస్తూ కమిషనర్ చంద్రశేఖర్, డీఈ గోపీనాథ్‌కు వినతి పత్రం అందజేశారు.

ఎనిమిది నెలలు గుడుస్తా..

హెచ్ఎండీఏ రూ.10 లక్షలు నిధులు మంజూరు చేయగా.. గతేడాది ఆగస్టు నెలలో టెండర్ ప్రక్రియను పూర్తి చేశారు. మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్ పెండ్యాల నర్సింహ టీచర్ కాలనీ ఫేజ్-1 సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి 8 నెలలు కావస్తున్నా.. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. డీఈ గోపీనాథ్ కావాలనే రోడ్డు పనులు ఆపుతున్నారని ఆరోపిస్తున్నారు. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయని పక్షంలో జిల్లా కలెక్టర్‌ను, సీడీఎంకు ఫిర్యాదు చేస్తామన్నారు. డీఈ వ్యవహార శైలి మారకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, రవినాయక్, ఎన్.శ్రీని వాస్, ఎన్.వెంకట స్వామి, ఎ.వెంకటేశ్, ఎన్.రాజ్‌కుమార్, మన్సూర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎంలో చోరీకి యత్నం

అలారం మోగడంతో అప్రమత్తం.. ఇద్దరు నిందితులు అరెస్టు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 22: శంషాబాద్ పట్టణంలోని యూనియన్ బ్యాంకు ఏటీఎంలో డబ్బులు దోపిడీ చేయడానికి ఇద్దరు వ్యక్తులు విఫలయత్నం చేశారు. గురువారం శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ జరిగిన ఘటన జరిగింది. సీఐ బాలరాజు తెలిపిన వివరాలు.. రాళ్లగూడ రోడ్డులోని ఏటీఎంలో డబ్బులు దోచుకోవడం కోసం ఇద్దరు వ్యక్తులు ప్రయత్నిస్తుండగా అలారం మోగిం ది. దీంతో స్థానికులు చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దర్యాప్తును ప్రారంభించి పోలీసు లు కేవలం రెండు గంటల వ్యవధి లో శంషాబాద్ పట్టణానికి చెందిన చేవెళ్ల కృష్ణ క్యాబ్ డ్రైవర్, సెక్యూ రిటీగార్డ్‌గా పని చేస్తున్న కృష్ణను అరె స్టు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

నేటి నుంచి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

కందుకూరు, ఫిబ్రవరి 22 : మండల పరి ధిలోని పులిమామిడి గ్రామంలో చీకటి వేంక టేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి. నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తిచేశారు.

మొహియుద్దీన్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ, అధ్యాపకుల బృందం

ప్రొఫెసర్ మొహియుద్దీన్‌కు డాక్టరేట్

హయత్‌నగర్, ఫిబ్రవరి 22: హయత్‌న గర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన భౌతిక శాస్త్ర అధ్యాపకుడు అవేష్ మొహియుద్దీన్‌కు డాక్టరేట్ డిగ్రీ అందుకున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భౌతిక శాస్త్రంలో ''ప్రి పరేషన్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ పీవీబీ మ్యాట్రిక్స్ బేస్డ్ నానో కాంపోజిట్'' అనే అంశంపై ప్రొఫెసర్ ఎన్.నరసింహులు పర్య వేక్షణలో ఆయన పరిశోధన చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ, ఉప ప్రధానచార్యులు డాక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుఖి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎస్.సుబ్రహ్మణ్యం, అధ్యాప కులు, అధ్యాపకేతర బృందం అవార్డు గ్రహీత మొహియుద్దీన్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

ఈస్ట్‌జోన్ ఆర్టీఓగా కిష్టయ్య

మలక్‌పేట, ఫిబ్రవరి 22: మూసారాంబాగ్‌లోని హైదరాబాద్ ఈస్ట్‌జోన్ ఆర్టీ ఓగా ఎల్.కిష్టయ్య బాధ్య తలు చేపట్టారు. నాలుగున్న రేండ్లుగా ఈస్ట్‌జోన్ ఆర్టీఓగా పనిచేసిన సుభాష్‌చంద్రా రెడ్డి ఇబ్రహీంపట్నం ఆర్టీ ఓగా బదిలీపై వెళ్లగా, అతడి స్థానంలో మంచిర్యాలలో డీటీఓగా పనిచేసిన కిష్టయ్య ఈస్ట్ జోన్‌గా ఆర్టీఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్టీఓ కిష్టయ్యకు ఏఓ విజయ్ కుమార్ పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు.

ఉచిత వివాహ వేదికను సద్వినియోగం చేసుకోవాలి

కాచిగూడ, ఫిబ్రవరి 22: యువకులు వరకట్నం తీసుకోకుండా వివాహాలు చేసుకోవాలని విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రాచారి పిలుపునిచ్చారు. గురువారం కాచిగూడ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. విశ్వకర్మ కమ్యూనిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇబ్రహీంపట్నంలోని మంగళ్‌పల్లి మహమ్మాయి దేవి ఆలయం ప్రాంగణంలో ఉచిత వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9848199744, 924773 7298 నంబర్లలో సంప్రదించాలి.

మార్చి 3న మతతత్వానికి వ్యతిరేకంగా ముస్లిం సంస్థల రాష్ట్ర స్థాయి సదస్సు

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 22: తెలంగాణ సహా దేశంలో ప్రస్తుతం సమాజం ఎదు ర్కొంటున్న సవాళ్లపై చర్చించేందుకు ప్రముఖ ముస్లిం మత, సామాజిక సంస్థల ఆధ్వర్యంలో మార్చి 3న రాష్ట్ర స్థాయి ముస్లిం సదస్సును నిర్వహించనున్నట్లు తహ రీక్ ముస్లిం షబ్బాన్ అధ్యక్షుడు ముష్తాక్ మాలిక్ తెలిపారు. తహరీక్ ముస్లిం షబ్బాన్, జమియాత్-ఏ-అహ్లే హదీస్, షరియా ఫైస్లా బోర్డు, ఎంపీజే, డబ్ల్యూ పీఐ, వహ్దత్ ఇస్లామీ, షియా కౌన్సిల్, జాతీయ సీరత్ కమిటీ తదితర ప్రముఖ సంస్థల ప్రతినిధులు సమావేశానికి హాజరై ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ముష్తాక్ మాలిక్ మాట్లాడుతూ.. మతపరమైన గుర్తింపు, సంస్కృతి, వారసత్వంపై జరుగుతున్న దాడిపై ముస్లిం నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారన్నారు. దేశంలో విద్వేషపూరిత వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న మతతత్వ శక్తులను ఓడించడంపై ప్రజల్లో, ముఖ్యంగా ముస్లింలలో అవగాహన కల్పించాలని నిర్ణయించామన్నారు. జ్ఞానవాపి జామియా మసీదు కేసుకు సంబంధించి, ప్రార్థనా స్థలాల చట్టం, 1991 మాత్రమే ప్రాతిపదికగా చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. వక్రీకరించిన చరిత్ర, విశ్వాసం ఆధారంగా తీసుకునే ఏ నిర్ణయాన్ని ముస్లింలు అంగీకరించరని తెలిపారు. షరియాతో విభే దించే ఏ చట్టాన్ని అయినా ముస్లిం సమాజం తిరస్కరిస్తుందన్నారు. మసీదలు, మదర్సాలు, షరియత్‌లపై దాడిని తాము సహించమన్నారు. ఢిల్లీలోని ఆరు శతా బ్దాల నాటి మహ్రోలీ మసీదు, మసీద్-ఏ-గఫూర్, ఉత్తరాఖండ్‌లోని హల్దీనిలోని మరియం మదర్సా కూల్చివేత, బాగ్‌పత్‌లోని దర్గాకు చెందిన భూమిని అప్పగిం చడంపై ప్రధాన స్రవంతి పార్టీల మౌనంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మార్చి 3న నిర్వహించే సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుంచి ఉలేమలాలు, మషై కీన్‌లు, సామాజిక కార్యకర్తలు, ఇమామ్‌లు, ఖలీబ్‌లు హాజరవుతారన్నారు.

మిథిలానగర్‌లో కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించి ఎమ్మెల్యే

బడంగ్‌పేట, ఫిబ్రవరి 22: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మిథిలానగర్‌లో ఎస్ ఆర్ శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యమాన్యం బద్దం మల్లారెడ్డి, కార్తీక్ రెడ్డి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు అనిల్ కుమార్ యాదవ్, భూపాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అర్కల కామేశ్ రెడ్డి, రాజ్‌కు మార్, దిండు భూపేశ్ గౌడ్, నాగరాజు, అంజయ్య తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

సరూర్‌నగర్ కట్టపై భవానీ దేవాలయం వద్ద రెడీ టూ సర్వ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన దృశ్యం

ఎల్బీనగర్, ఫిబ్రవరి 22: రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ చెరువు కట్టపై శంకేశ్వర్‌బజార్ చౌరస్తాలోని భవానీశం కర్ ఆలయం వద్ద గురువారం ఉచిత వైద్య శిబి రాన్ని నిర్వహించారు. సుమారు వంద మందికి పైగా పరీక్షలు చేయించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ చిలుకూరి రాంరెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువత కమిటీ అధ్యక్షుడు శివ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడీ టూ సర్వ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ శంకర్, పి.అశో క్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, వీర భద్రారావు, వెంకటేశ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవి ప్రసాద్‌కు మద్దతుగా మాట్లాడుతున్న జగన్మోహనశర్మ, మునిపల్లె శ్రీనివాస్

స్వతంత్ర అభ్యర్థికి మద్దతు

ఆర్కేపురం, ఫిబ్రవరి 22: మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైష్ణవి ప్రసాద్‌కు తెలంగాణ బ్రహ్మణ సేవా సంఘ సమాఖ్య (టీబీఎస్ఎస్) పూర్తి మద్దతు ఇస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహనశర్మ, గ్రేటర్ హైదరా బాద్ అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్ తెలి పారు. గురువారం ఆర్కేపురం డివిజన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లా డారు. వైష్ణవి ప్రసాద్ 40 ఏండ్లుగా క్యాటరింగ్ వృత్తితో పాటు కులాలకు మతాలకు అతీతంగా పేదలకు ఉచిత వివాహాలు, విద్య, వైద్యం తది తర సేవలు అందిస్తున్నారని చెప్పారు. అదే విధంగా కరోనా సమయంలో జంటనగరాల్లో లక్షలాది మందికి ఉచిత భోజనం అందించా రని తెలిపారు. రఘునందన్, బనగిరి నాగ రాజ్, సుబ్బారావు, ప్రభాకర్‌మూర్తి, గిరిజా కుమారి, రవి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

వైద్యశాల విభాగాలను ప్రారంభిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలి

అత్తాపూర్, ఫిబ్రవరి 22: పేద లకు అతితక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించే దిశగా జర్మెంటెన్ దవాఖాన కృషి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తెలిపారు. రాజేంద్ర నగర్ సర్కిల్ అత్తాపూర్‌లో జర్మెం టెన్ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్, నూతన ఆర్థోపెడిక్ బ్లాక్, కార్డియాలజీ విభాగం, అడ్వాన్స్ క్యాథ్‌ల్యాబ్‌ను మంత్రి ప్రారంభించారు. ప్రైవేటు వైద్యశాలల నిర్వాహకులు పేదలకు తక్కువ ఖర్చుతోనే మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాల న్నారు. కార్యక్రమంలో దవాఖాన చైర్మన్, ఎండీ డాక్టర్ మీర్ జావేద్ జర్‌ఖాన్, సీఈవో జైరాం ఆనంద్ బాబు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ మీర్ ఖాలీద్‌ఆలీ, సీవోవో హుమేర్ నూషీన్, సీబీవో మహమ్మాద్ ఓమర్‌ఖాన్ పాల్గొన్నారు.

హెల్మెట్లు పంపిణీ

అంబర్‌పేట, ఫిబ్రవరి 22 : రోడ్డు భద్రత అవగాహన కార్యక్ర మంలో భాగంగా స్ఫూర్తి భవన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హీరో కార్పొరేషన్, ఇండియన్ హెడ్ ఇంజురీ ఫౌండేషన్ సౌజన్యంతో ఫస్ట్ క్లాస్ నుంచి ఆరో తరగతి చదివే పిల్లలకు గురువారం హెల్మెట్లను పంపిణీ చేశారు. దీనికి ముఖ్య అతి థులుగా బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, నల్లకుంట కార్పొరేటర్ వై. అమృత హాజరై చిన్నారులకు హెల్మెట్లను అందజే శారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రు లకు అవగాహన కల్పించడానికి ఈ హెల్మెట్లను పంపిణీ చేసినట్లు ఐహె చ్ఐఎఫ్-హీరో కార్పొరేషన్ ఇన్ చార్జి అనురాధ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ దేవ దాసు, సంస్థ అధ్యక్షుడు మధుసూ దన్‌యాదవ్, కోఆర్డినేటర్ శిరీష, కృష్ణ, శ్రీనివాస్, సునీల్, స్వప్న, ప్రశాంతి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టాప్‌లో ఆర్టీసీ బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

ఎల్బీనగర్‌లో ఆర్టీసీ బస్సుల కోసం రోడ్డుపైన ఎదురు చూస్తున్న ప్రయాణికులు

ప్రయాణికుల పడిగాపులు

- ఆర్టీసీ బస్సుల కోసం ప్రజల పాట్లు
- సమయానికి బస్సులు రాక ఇక్కట్లు.. ఎండలో ఎదురుచూపులు
- వచ్చిన బస్సు.. ప్రయాణికులతో కిటకిట
- గంటల తరబడి బస్ స్టాపుల్లో పడిగాపులు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 22: అరకొర ఆర్టీసీ బస్సులతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడు తున్నారు. ఓ వైపు ఎండలు, మరోవైపు కని పించని బస్సులు వెరసి ప్రజలు రోడ్లపై, బస్ స్టాప్‌లో పడిగాపులు కాస్తున్నారు. ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ వంటి ప్రధాన ప్రాంతాల్లో ప్రయాణికుల అవస్థలు వర్ణణాతీతం. ఆర్టీసీ బస్సులు తగ్గిపోవడం, ఉచిత ప్రయాణం నేప థ్యంలో బస్సుల కోసం ప్రయాణికులు పెరిగి పోవడంతో బస్సుల కోసం వేచి చూసి మరీ ఇబ్బందులు పడుతున్నారు. నగరానికి నిత్యం రాకపోకలు సాగించేవారు ఆర్టీసీ బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి దాపురించిందని పలువురు వాపోతు న్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్లు

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 22: ఆజంపురా డివిజన్‌లో విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. డివిజన్ పరిధిలోని చంచల్ గూడలో ఈ రోషన్ డెయిరీ ఫాం, కాలాడేరా పూల్‌బాగ్, మలక్‌పేట అక్బర్ టవర్, చాదర్‌ఘాట్‌లోని ఖాజా హయాతుల్లా మసీద్ ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ ఎంఐఎం నాయకుడు షేక్ మొహియుద్దీన్ అబ్రార్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్రార్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులను తొలగించేందుకు 100 కేవీ సామర్థ్యం కలిగిన ట్రాన్స్ ఫార్మర్ల స్థానంలో కొత్తగా 160కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు.

పురాతన బావిని పునరుద్ధరించాలి

డీసీ సుజాతకు వినతి పత్రం ఇస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి తదితరులు

ఆర్కేపురం, ఫిబ్రవరి 22 : సరూర్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేప ట్టిన సుజాతను గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పున్న గణేశ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణా పురం కాలనీ పార్కులో వున్న పురాతన బావి పూడిక తీసి పునరుద్ధరణ కోసం నిధులు కేటాయిం చాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌కేపురం కాలనీవాసులు రామారావు, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు రమేశ్, మహేందర్, శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్ తదిత రులు ఉన్నారు.

పిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న బాల రక్ష భవన్ కో-ఆర్డినేటరర్ హర్షవర్ధని

కందుకూరు, ఫిబ్రవరి 22 : పిల్లల రక్షణ అందరి బాధ్యత అని బాల రక్ష భవన్ కో-ఆర్డినేట రర్ హర్షవర్ధని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల ప్రభుత్వ పాఠశాలలో బాలల హక్కులు.. సమస్యలపై రంగారెడ్డి జిల్లా బాలల పరి రక్షణ విభాగం అవగాహన సదస్సును నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లా డుతూ.. బాల్య వివాహాలు చేస్తే నేరమని పేర్కొ న్నారు. బాల కార్మికులు మత్తుకు బానిసలు కాకుండా చూడాలని కోరారు. మత్తును అరికట్టా ల్సిన అవసరం ఎంతైన ఉందని ఆ బాధ్యత ప్రతి క్కరిపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో రంగారెడి జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కో-ఆర్డినేటర్ శేఖర్, అంగన్‌వాడీ సూపర్‌వేజర్ సబిత, కేజీబీవీ టీచర్ మంజుల, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

Ranga Reddy Co-op. Urban Bank Ltd.
(Regd. No. T.B. 503)
H.No. 11-9-8, Abhiteja R B Castle, Ground Floor 4 & 5,
Nagole Road, Lakshmi Nagar Colony, Kothapet,
Hyderabad - 500 102. R.R. Dist.
Tel: 040-24053232, 24053899.
www.rangareddybank.com, e-mail:rangareddybank@gmail.com

22-02-2024

NOTICE OF GENERAL BODY MEETING

Notice is hereby given to the members that the General Body Meeting of Ranga Reddy Co-op. Urban Bank Ltd (TB.503) Kothapet, RR Dist will be held on Saturday, 16th March, 2024 at 11.30 AM in the cellar of our Bank Premises to transact the following business.

1. To consider Annual Administrative Report for the year 2023-24.
2. To approve the Receipts and Payments from 01.04.2023 to 29.02.2024.
3. To approve all the investments/withdrawals and securities purchased/ sold from 01.07.2023 to 29.02.2024.
4. To approve all types of loans sanctioned from 01.04.2023 to 29.02.2024.
5. To review all overdue/NPA accounts and loans caused under legal action.
6. Presentation of Budget for 2024-25. To approve Annual Budget of Income and Expenditure for the year 2024-25.
7. To ratify shares issued/closed/transferred from 01.07.2023 to 29.02.2024.
8. To appoint Statutory Auditor for Financial Year 2023-2024.
9. Any other subject with the permission of the Chair.

(By order of the Board of Directors)
Place: Kothapet (RR Dist) Sd/- **B. VENKATESWARA RAO**
Date: 22.02.2024 **CHIEF EXECUTIVE OFFICER**

Important Note to Members

1. Members are requested to bring their share certificates/identity cards for identification.
2. Members who do not have identity cards are requested to bring 3 passport size photographs noting their Names, No of shares held and Certificate No. on the reverse side of the photographs, handover them in Reception counter and collect the identity cards.